దైవజ్ఞ శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి M.A., (Astrology) M.A., (Eng. Litt)
డా॥ పి. అరవింద్ M.A., (Astrology) గార్లచే గణించబడిన
ఓం శ్రీ పరాశర జ్యోతిష్య వాస్తు నిలయం వారి 2016-2017



శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)

# "శ్రీ దుర్ముఖి నామ సం॥ర రాశి ఫలితాలు"

మీకు ఉచితంగా అందిస్తున్న వారు
www.oursubhakaryam.com



డా॥ పి. అరవింద్
M.A., (Astrology)



# 2016-2017 శ్రీ దుర్ముఖి నామ సంవత్సర సింహ రాశి రాశి ఫలితాలు



**ఆదాయం:11 రాజపూజ్యం : 06 వ్యయం : 05 అవమానం : 03**

మీ జన్మనక్షత్రం మఘ 1,2,3,4పా॥ పుబ్బ 1,2,3,4 పా॥ ఉత్తర 1వ పా॥లలో ఒకటి అయిన మీది సింహ రాశి అగును.

మీ పేరులోని మొదటి అక్షరం "మా,మీ,మూ,మే,మో,టా,టీ,టూ,టే" అను అక్షరములలో ఒకటి అయినచో మీది సింహరాశి.

శ్రీ దుర్ముఖి నామ సంవత్సరం సింహరాశి వారికి అనుకూల ఫలితములను కలిగించదు. సంవత్సర ఆరంభం నుండి 11-8-2016 వరకూ గురువు, మిశ్రమ ఫలితములను కలిగించును. లాభవ్యయములు సమానంగా ఉండును. 11-8-2016 తదుపరి విద్యార్థులకు మంచి చేయును. నూతన విద్యలు అభ్యసించుట, పరదేశి విద్యాలయాలందు విద్యార్జన చేయుట ఏర్పడును. మధ్య మధ్య నిలువ ధనమును, మధ్య మధ్య ఋణములు ఏర్పరచును.

సంవత్సర ప్రారంభం నుండి 26-1-2017 వరకూ శని స్వల్ప యోగమును కలిగించును. భూ సంపదను, వాహన యోగమును, వారసత్వ లాభములను కలిగించును. 26-1-2017 తదుపరి ఆర్థికంగా యోగించినా సంతాన సంబంధ విషయాలలో విచారమును ఏర్పరచును.

సంవత్సరం అంతయూ రాహు కేతువుల వలన యోగించదు. శరీర సౌఖ్యము తక్కువ అగుట, కళత్ర సౌఖ్యము లేకుండుట, శరీరమునకు అనారోగ్యం కలుగచేయును.

**దోషములు - శాంతులు :**

⇨ సింహరాశి వారికి అర్ధ అష్టమ శని వలన ఆర్థిక, సంతాన సంబంధ నష్టములు ఎదురైనపుడు శనికి శాంతి జపములు జరిపించవలెను.

**1. చైత్రమాసం : (8 ఏప్రియల్ 2016 నుండి 6 మే 2016 వరకూ)**

ఈ మాసంలో శ్రమానంతర కార్యజయం ఏర్పడును. ఆశావాద దృక్పదంతో జీవించెదరు. కుటుంబ సభ్యుల సహకారం పొందెదురు. కుటుంబం లోని పెద్ద వయస్సువారికి మంచిదికాదు. ఆకస్మిక ప్రయాణములు ఏర్పడును. మిత్రుల ఎంపికలో జాగ్రత్త అవసరం. పెట్టుబడులకు మంచిది కాదు.

ఈ మాసంలో మఖా నక్షత్రీకులకు ఏప్రియల్ 12, 14, 21 మరియు మే 1, 3 తేదీలు మంచివి కావు. పుబ్బా నక్షత్రీకులకు ఏప్రియల్ 13, 15, 22 తేదీలు మంచివి కావు. ఉత్తరా నక్షత్రీకులకు ఏప్రియల్ 24, మే 5 తేదీలు మంచివి కావు.

**2. వైశాఖమాసం : (7 మే 2016 నుండి 5 జూన్ 2016 వరకూ)**

ఈ మాసంలో ఆరంభించిన పనులలో విజయం లభించును. తల్లితండ్రుల విషయములో అపరాధ భావం వెంటాడును. ప్రభుత్వ సంబంధ విషయాలలో మీ ప్రయత్నాలు లాభించును. నూతన ఆదాయ మార్గములు ఏర్పడును. సంతానానికి మంచిదికాదు. వారి ఆరోగ్య సమస్యలు ఆందోళన కలిగించును.

ఈ మాసంలో మఖా నక్షత్రీకులకు మే 9, 18, 28 తేదీలు మంచివి కావు. పుబ్బా నక్షత్రీకులకు మే 12, 21 మరియు జూన్ 1 తేదీలు మంచివి కావు. ఉత్తరా నక్షత్రీకులకు మే 21, 23, 30 తేదీలు మంచివి కావు.

C Copy rights reserved with www.oursubhakaryam.com
We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com



శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)



డా॥ పి. అరవింద్
M.A., (Astrology)

**3. జ్యేష్ఠమాసం : (6 జూన్ 2016 నుండి 4 జూలై 2016 వరకూ)**

ఈ మాసంలో మాటపలుకుబడిపై పనులు పూర్తి అగును. ఆదాయం సామాన్యం. కుటుంబంలో జరుగు వాదోపవాదాలు మీకు అనుకూలంగా ఉండవు. ప్రేమ వ్యవహారములలో అశాంతి ఏర్పడును. వివాహ ప్రయత్నాలు లాభించవు. వ్యాపార రంగంలో నూతన పెట్టుబడులకు ఇది సమయం కాదు. కోర్టు కేసులు, తగవులలో ఇరుక్కొను అవకాశం కలదు.

ఈ మాసంలో మఖా నక్షత్రీకులకు జూన్ 8, 15, 17, జూలై 3 తేదీలు మంచివి కావు. పుబ్బా నక్షత్రీకులకు జూన్ 7, 16, 27 తేదీలు మంచివి కావు. ఉత్తరా నక్షత్రీకులకు జూన్ 17, 19, 28 తేదీలు మంచివి కావు.

**4. ఆషాఢమాసం : (5 జూలై 2016 నుండి 2 ఆగష్టు 2016 వరకూ)**

ఈ మాసంలో ఆదాయం పెరుగును. పాత మిత్రుల పరిచయం, నూతన ఉద్యోగ అవకాశములు, తోటి ఉద్యోగుల సహకారం లభించును. కుటుంబంలో జరిగే ఒక ఉత్సవం కొరకు శ్రమించెదరు. జీవిత భాగస్వామి తరుపు బంధువర్గంలోని వారికి మంచిది కాదు. మాసాంతంలో ప్రయాణాలు ఏర్పడును.

ఈ మాసంలో మఖా నక్షత్రీకులకు జూలై 5, 12, 24 తేదీలు మంచివి కావు. పుబ్బా నక్షత్రీకులకు జూలై 13, 23, 24, 25 తేదీలు మంచివి కావు. ఉత్తరా నక్షత్రీకులకు జూలై 5, 7, 14 తేదీలు మంచివి కావు.

**5. శ్రావణమాసం : (3 ఆగష్టు 2016 నుండి 1 సెప్టెంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో ధనవ్యయం అధికం. ఆరోగ్య సమస్యలు, పెరిగిన కుటుంబ అవసరాల వలన, తగ్గిన వ్యాపారం వలన ఆర్థిక భారం ఏర్పడును. ఉద్యోగ జీవనంలోని వారికి కార్యవర్గం పెరుగును. సమయానికి మీ కార్యములను పూర్తిచేయలేరు. గృహంలో ధన నష్టమునకు సంబంధించిన వార్త ఆందోళన కలిగించును.

ఈ మాసంలో మఖా నక్షత్రీకులకు ఆగష్టు 9, 11, 18 తేదీలు మంచివి కావు. పుబ్బా నక్షత్రీకులకు ఆగష్టు 12, 13, 21 తేదీలు మంచివి కావు. ఉత్తరా నక్షత్రీకులకు ఆగష్టు 3, 11, 22 తేదీలు మంచివి కావు.

**6. జ్యేష్ఠమాసం : (2 సెప్టెంబరు 2016 నుండి 30 సెప్టెంబరు 2016 వరకూ)**

ఈ మాసం అనుకూలమైన ఫలితములను కలిగించును. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న విషయంలో శుభం చేకూరును. దూర ప్రాంత నివాస ప్రయత్నాలు ఫలించును. ధనాదాయం పెరుగును. చక్కటి ఆత్మ విశ్వాసంతో కార్యములు పూర్తి చేయుదురు. సమావేశాలలో పాల్గొనెదరు. చక్కటి గుర్తింపు లభించును. విద్యార్థులకు చక్కటి అనువైన కాలం.

ఈ మాసంలో మఖా నక్షత్రీకులకు సెప్టెంబరు 5, 15, 16 తేదీలు మంచివి కావు. పుబ్బా నక్షత్రీకులకు సెప్టెంబరు 8, 15, 17 తేదీలు మంచివి కావు. ఉత్తరా నక్షత్రీకులకు సెప్టెంబరు 6, 9, 18 తేదీలు మంచివి కావు.

**7. ఆశ్వీయుజమాసం : (1 అక్టోబరు 2016 నుండి 30 అక్టోబరు 2016 వరకూ)**

ఈ మాసంలో మీ ప్రమేయం లేకుండగనే అపవాదులు ఎదుర్కొందురు. పరుషమైన మాటలకు బాధపడుదురు. ధనవ్యయం అదుపు తప్పును. భాతృవర్గం వారితో కలతలు ఏర్పడును. ప్రయాణాలలో జాగ్రత్త అవసరం. సహచరుల వైఖరి మీకు ప్రతిబంధకము అగును. కార్యనిర్వహణలో కష్టములు తప్పవు.

ఈ మాసంలో మఖా నక్షత్రీకులకు అక్టోబరు 3, 5, 13, 14 తేదీలు మంచివి కావు. పుబ్బా నక్షత్రీకులకు అక్టోబరు 5, 15 తేదీలు మంచివి కావు. ఉత్తరా నక్షత్రీకులకు అక్టోబరు 4, 7, 16 తేదీలు మంచివి కావు.


C Copy rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com


శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)


డా॥ పి. అరవింద్
M.A., (Astrology)



**8. కార్తీకమాసం : (31 అక్టోబరు 2016 నుండి 29 నవంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో గృహమునకు సంబంధించిన క్రయవిక్రయాలు లాభించును. ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభమగుతాయి. ఆర్థిక స్థిరత్వం కొరకు చేయు పనులు లాభిస్తాయి. నూతన వస్తువులు సమకూర్చుకొందురు. సంతాన వైఖరి చికాకులు కలిగించును. ధార్మిక కార్యక్రమంలో పాల్గొందురు. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు లాభించును.

ఈ మాసంలో మఖా నక్షత్రీకులకు నవంబరు 1, 8, 11, 16 తేదీలు మంచివి కావు. పుబ్బా నక్షత్రీకులకు నవంబరు 2, 11, 17 తేదీలు మంచివి కావు. ఉత్తరా నక్షత్రీకులకు నవంబరు 10, 12 తేదీలు మంచివి కావు.

**9. మార్గశిరమాసం : (30 నవంబరు 2016 నుండి 29 డిశెంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో మీ ఆలోచనలలో ఉన్న ప్రణాళికలు కార్యరూపం దాల్చును. చక్కటి గుర్తింపు లభించును. ఉద్యోగ, వ్యాపార రంగములలోని వారికి అవకాశములు అందివచ్చును. ధనాదాయం బాగుండును. మీ ఆలోచనలకు తగినటువంటి వ్యక్తులతో పరిచయం ఏర్పడును. సంతాన సంబంధ ప్రయత్నాలలో దైవ ఆశీస్సులు అవసరం.

ఈ మాసంలో మఖా నక్షత్రీకులకు డిశెంబరు 6, 14, 25 తేదీలు మంచివి కావు. పుబ్బా నక్షత్రీకులకు డిశెంబరు 9, 15, 17 తేదీలు మంచివి కావు. ఉత్తరా నక్షత్రీకులకు డిశెంబరు 9, 18, 25 తేదీలు మంచివి కావు.

**10. పుష్యమాసం : (30 డిశెంబరు 2016 నుండి 28 జనవరి 2017 వరకూ)**

ఈ మాసంలో ధనాదాయం సామాన్యం. వ్యయం పెరుగును. ధన లేదా వస్తు నష్టము ఏర్పడు సూచన. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనెదరు. దూరప్రాంతం నుండి శుభవార్త చేరును. సాంకేతిక రంగంలోని వారికి ఒడిదుడుకులు ఎదురగును. కానీ ఉద్యోగ నష్టం ఏర్పడదు. కుటుంబ సభ్యులతో ఆహ్లాదకర సమయాన్ని గడుపుదురు.

ఈ మాసంలో మఖా నక్షత్రీకులకు జనవరి 2, 4, 10, 21 తేదీలు మంచివి కావు. పుబ్బా నక్షత్రీకులకు జనవరి 11, 13, 20 తేదీలు మంచివి కావు. ఉత్తరా నక్షత్రీకులకు జనవరి 14, 22, 24 తేదీలు మంచివి కావు.

**11. మాఘమాసం : (29 జనవరి 2017 నుండి 26 జనవరి 2017 వరకూ)**

ఈ మాసంలో శుభకార్య సంబంధమైన వ్యయం అధికంగా ఏర్పడును. కుటుంబ అనారోగ్యత, ధారాపుత్రాది పీడ బాధించును. ఆత్మీయులు తోడుగా నిలుస్తారు. భాగస్వామ్య వ్యాపారములందు మిశ్రమ ఫలితములు ఏర్పడును. వాహనముల విషయంలో జాగ్రత్త అవసరం. వయస్సుకు మించిన అనుభవాలను ఎదుర్కొనవలసి వచ్చును.

ఈ మాసంలో మఖా నక్షత్రీకులకు జనవరి 31, ఫిబ్రవరి 7, 16 తేదీలు మంచివి కావు. పుబ్బా నక్షత్రీకులకు ఫిబ్రవరి 1, 9, 17 తేదీలు మంచివికావు. ఉత్తరా నక్షత్రీకులకు ఫిబ్రవరి 10, 18, 20 తేదీలు మంచివికావు.

**12. ఫాల్గుణమాసం : (27 ఫిబ్రవరి 2017 నుండి 28 మార్చి 2017 వరకూ)**

ఈ మాసం మిశ్రమ ఫలితాలను కలిగించును. వృత్తి జీవనంలో సంతోషమును, కుటుంబ జీవనంలో అపసవ్యతలను కలిగించును. కుటుంబ వాతావరణంలో ఆందోళన పూరిత సంఘటనలు ఏర్పడగలవు. ముఖ్యంగా భాతృవర్గం వారికి మంచిదికాదు. ధనాదాయం సామాన్యం శత్రుపీడ బాధించ గలదు.

ఈ మాసంలో మఖా నక్షత్రీకులకు ఫిబ్రవరి 27, మార్చి 6, 8, 17 తేదీలు మంచివి కావు. పుబ్బా నక్షత్రీకులకు మార్చి 7, 16, 18 తేదీలు మంచివి కావు. ఉత్తరా నక్షత్రీకులకు మార్చి 2, 8, 10, 19 తేదీలు మంచివి కావు.

**శుభం**

C Copy rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com